మరో ప్రజా సంకల్పం

గురువారం, 26 నవంబరు 2026 | Evening News Bulletin | పేజీలు : 8

ప్రతి రోజూ సాయంత్రం మరో ప్రజాసంకల్పం ఈ-పేపర్‌లో వచ్చే సమాచారం కోసం
ఈ QR కోడ్‌ను స్కాన్ చేసి వాట్సాప్ ఛానల్‌లో జాయిన్ అవ్వండి.

హాట్‌లైన్ రాజకీయాల కోసం

బాబు మౌనం

సీమకు హక్కు ఉంది.. నీటిని ఎత్తిపోస్తే అభ్యంతరమెందుకు?

రాయలసీమ లిఫ్ట్‌పై వైయస్ జగన్ సూటి ప్రశ్న

- పథకం ఆవశ్యకతను చెప్పాల్సిన చంద్రబాబుకు మౌనమెందుకు?
- అవే కృష్ణా జలాలు, అవే కేటాయింపులు.. సీమ అదనంగా అడిగిందేమిటి?
- కొత్త కాల్వలు లేవు.. అదనపు రిజర్వాయర్లు లేవు.. కొత్త ఆయకట్టూ లేదు
- పోతిరెడ్డిపాడు నుంచి పూర్తిస్థాయిలో 44 వేల క్యూసెక్కులు పారాలంటే శ్రీశైలంలో 880 అడుగులకు పైగా నీటిమట్టం ఉండాలి
- 854 అడుగుల దిగువన పోతిరెడ్డిపాడు ద్వారా నీరు తీసుకోలేని పరిస్థితి
- ఎగువ నుంచి తగ్గుతున్న ప్రవాహాలు.. వచ్చిన నీటినీ విద్యుదుత్పత్తికి దిగువకు వదిలేస్తున్నారన్న జగన్
- తెలంగాణ పథకాల తరలింపు సామర్థ్యం రోజుకు దాదాపు 3 టీఎంసీలు
- నీటిమట్టం తగ్గినప్పుడు ఎత్తిపోసేది అదే పోతిరెడ్డిపాడు కాల్వలోకే
- పాత జలాశయాలు నింపి సీమ గొంతు తడిపేందుకే ఎత్తిపోతల 'బీమా'
- దాదాపు పూర్తయిన పనులను చంద్రబాబు అధికారంలోకి రాగానే ఆపేశారంటూ ధ్వజం



తాడేపల్లి: శ్రీశైలంలో నీళ్లున్నాయి.. ఆ నీటిలో రాయలసీమ ప్రాజెక్టులకు కేటాయింపులూ ఉన్నాయి.. కానీ జలాశయంలో నీటిమట్టం పడిపోతే పోతిరెడ్డిపాడు నుంచి ఆ నీటిని తీసుకోలేరు. అప్పుడు కాగితంపై ఉన్న కేటాయింపు సీమ పల్లెల దాహం ఎలా తీరుస్తుంది? రైతు పొలానికి తడి ఎలా అందిస్తుంది? రాయలసీమ ఎత్తిపోతల పథకంపై తెలంగాణలో పార్టీల మధ్య సాగుతున్న మాటల యుద్ధానికి వైయస్ జగన్ ఈ ప్రశ్నతో సమాధానమిచ్చారు. నీటిమట్టం తగ్గిన రోజుల్లోనూ సీమ తన వాటాను వాడుకునేందుకు ఈ పథకం ఒక 'ఇన్సూరెన్స్' అని వివరించారు. ఆ అవసరాన్ని గట్టిగా చెప్పాల్సిన ముఖ్యమంత్రి చంద్రబాబు ఎందుకు మౌనం వహిస్తున్నారని నిలదీశారు. ఈ మేరకు వైయస్ జగన్ ట్వీట్ చేశారు. ట్వీట్లో ఆయన ఏమన్నారంటే..

- మిగతా 2లో

పల్నాడు జిల్లా వెల్లటూరు గ్రామం లో టీడీపీ గుండాల అరాచకం.. పోలీసుల సమక్షంలోనే రిగ్గింగ్ చేస్తున్న టీడీపీ గుండాలను తరిమి కొట్టిన గ్రామస్తులు.



రాజ్యాంగ దినోత్సవాన..

రెడ్‌బుక్ టెర్రర్!

పంచాయతీ పోలింగ్‌లోనూ వెన్నుపోటు పార్టీ రౌడీయిజం

ఏజెంట్లను గెంటేసి టీడీపీ గూండాల అరాచకాలు

- పల్నాడు, తిరుపతి జిల్లాల్లో యథేచ్ఛగా రిగ్గింగ్
- సర్పంచ్ అభ్యర్థులు, బూత్ ఏజెంట్లపై దాడులు, కిడ్నాపులు
- మహిళపైకి దూసుకొచ్చిన టీడీపీ ఎమ్మెల్యే అఖిలప్రియ కారు
- శ్రీరంపురంలో ఏజెంట్ రాంబాబుపై మూకుమ్మడి దాడి
- రౌతుకుంటలో పోలింగ్ వేళ సర్పంచ్ అభ్యర్థి జాడేదని సీఐని నిలదీసిన గ్రామస్థులు
- ప్రసన్నాయనపల్లిలో సిబ్బంది సంతకాలు చేస్తుండగానే బ్యాలెట్ పత్రాలు మాయం
- జొన్నలగడ్డలో మహిళా ఏజెంట్లను బయటకు పంపి రిగ్గింగ్
- రామగిరి, కనగానపల్లి బూత్‌ల వద్ద ఓటర్ల బైఠాయింపు
- జమ్ములదిన్నెలో రిగ్గింగ్.. పరస్పర దాడులతో మధ్యలోనే ఆగిన ఓటింగ్
- ఆలూరులో దొంగ ఓట్ల రగడ.. పెదముషిడివాడలో ఇద్దరు మహిళలు అదుపులోకి
- గొట్లూరులో మంత్రి పీఏను అడ్డుకున్న మహిళలు..



భారత రాజ్యాంగ దినోత్సవం వేళ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రజాస్వామ్యంపై పచ్చ ఉగ్రవాదుల దాడి కొనసాగింది. పంచాయతీ ఎన్నికల పోలింగ్ రోజు కూడా టీడీపీ రౌడీయిజం యథేచ్ఛగా జరిగింది. పోలింగ్ బూత్‌ల్లోకి చొరబడి అడ్డూఅదుపు లేకుండా రిగ్గింగ్‌కు పాల్పడ్డారు. సర్పంచ్ అభ్యర్థులు, ఏజెంట్లపై దాడులు, కిడ్నాపులకు పాల్పడ్డారు. ఓటర్ల తీర్పును అపహాస్యం చేస్తూ వెన్నుపోటు పార్టీ సైకోలు అరాచకాలు చేశారు. పల్నాడు, చిత్తూరు జిల్లాల్లో రిగ్గింగ్ మొదలు రాష్ట్ర వ్యాప్తంగా పచ్చ పార్టీ దుర్మార్గాలకు అంతేలేకుండాపోయింది.

- మిగతా 3-5 పేజీల్లో..



ఎన్టీఆర్ జిల్లా రెడ్డిగూడెం మండలం శ్రీరాంపురంలో వైయస్సార్ సీపీ ఏజెంట్ వెల్ది రాంబాబుపై రక్తం వచ్చేలా తన దాడి చేసిన టీడీపీ నేత కేశిబాబు

హాట్‌లైన్ రాజకీయాల కోసం బాబు మౌనం

సీమకు హక్కు ఉంది.. నీటిని ఎత్తిపోస్తే అభ్యంతరమెందుకు?

రాయలసీమ లిఫ్ట్‌పై వైయస్ జగన్ సూటి ప్రశ్న



హాట్‌లైన్ కాంగ్రెస్‌తో చంద్రబాబు దోస్తీ

రాయలసీమ లిఫ్ట్ స్కీంపై, తెలంగాణలో పార్టీల మధ్య జరుగుతున్న మాటల యుద్ధం వాస్తవాలను మరుగున పరుస్తోంది. దీనిపై స్పష్టత ఇవ్వాల్సిన చంద్రబాబు తన హాట్‌లైన్ కాంగ్రెస్‌తో దోస్తీ రాజకీయాలకోసం మౌనంగా ఉన్నాడు. మా ప్రభుత్వ హయాంలో చేపట్టిన రాయలసీమ లిఫ్ట్ స్కీం కొత్త ప్రాజెక్టు కాదు! దీనికి అదనపు నీటి కేటాయింపులు లేవు, కొత్త కాల్వలు లేవు, అదనపు రిజర్వాయర్లు లేవు, అదనపు ఆయకట్టూ లేదు! అదే కృష్ణానది, అవే నీళ్లు, అవే కేటాయింపులు, అదే పోతిరెడ్డిపాడు నుంచి అవే కాల్వల ద్వారా దుర్భిక్ష పరిస్థితులను తరచుగా ఎదుర్కొనే, అవే రాయలసీమ ప్రాజెక్టులకు కేటాయించిన, అవే జలాలనే సమర్థవంతంగా వినియోగించుకునేందుకు ఏర్పాటు చేసిన ఒక ఇన్సూరెన్స్ స్కీం లాంటిదే ఈ పథకం.కొన్ని దశాబ్దాలుగా కృష్ణానది ద్వారా రాష్ట్రానికి వచ్చే నీళ్లు తగ్గిపోతున్న నేపథ్యంలో, పైనుంచి నీళ్లు రాకపోవడం ఒక సమస్య అయితే, వచ్చిన ఆ నీటిని కూడా తెలంగాణ రాష్ట్రం విద్యుత్ ఉత్పత్తి పేరుతో ఇష్టానుసారంగా దిగువకు వదిలేయడం మరొక తీవ్రమైన సమస్య.

800 అడుగుల పైన ఉండాలి

పోతిరెడ్డిపాడు హెడ్‌రెగ్యులేటర్ ద్వారా, శ్రీశైలం నుంచి పూర్తిస్థాయిలో, అంటే 44వేల క్యూసెక్కుల నీళ్లు పారాలంటే శ్రీశైలంలో నీటిమట్టం కనీసం 880 అడుగులపైన ఉండాలి. ఆ నీటి మట్టం 854 అడుగుల దిగువకు పడిపోతే అసలు నీళ్లే పంపలేం. ఆ 880 అడుగులపైన రిజర్వాయర్ లెవల్ ఎన్నిరోజులు ఉంటుందో కూడా తెలియని పరిస్థితి. దీనివల్ల రాయలసీమ తాగునీటి, సాగునీటి అవసరాలు తీరడం అసాధ్యంగా మారుతూ వస్తోంది. మరోవైపు తెలంగాణ రాష్ట్రం శ్రీశైలంలో 800 అడుగుల నుంచే నీటిని తీసుకునేందుకు, పాలమూరు-రంగారెడ్డి ద్వారా రోజుకు 1.5 టీఎంసీలు, డిండి ద్వారా 0.5 రోజుకు టీఎంసీ, కల్వకుర్తి ద్వారా రోజుకు 0.4 టీఎంసీ , ఎస్ఎల్‌బీసీ ద్వారా రోజుకు 0.5 టీఎంసీ, మొత్తంగా దాదాపుగా రోజుకు 3 టీఎంసీలు తరలించే సామర్థ్యంతో జోరుగా ముందుకెళ్తోంది. వీటికి తోడు 800 అడుగుల నుంచే విద్యుత్ ఉత్పత్తి పేరిట నీటిని వదిలేస్తోంది.

ప్రత్యామ్నాయంగా సీమ లిఫ్ట్‌ను చేపట్టాం

ఇలాంటి పరిస్థితుల్లోనే ప్రత్యామ్నాయంగా వైయస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో రాయలసీమ లిఫ్ట్ స్కీంను చేపట్టాం. శ్రీశైలం నుంచి పోతిరెడ్డిపాడు ద్వారా నీళ్లు తీసుకోలేని సంక్లిష్టమైన పరిస్థితుల్లో లిఫ్ట్ చేసి, అదే పోతిరెడ్డిపాడు కాల్వలోకి నీటిని ఎత్తిపోసి, ఇప్పటికే ఉన్న పాత రిజర్వాయర్లకు చేరవేయడమే ఈ పథకం ఉద్దేశం. నీటి కేటాయింపులు ఉన్నా, వినియోగించుకునే అవకాశం లేకపోతే ఆ కేటాయింపులకు సార్థకత ఏముంటుంది? అదనపు నీటి కేటాయింపులు, అదనపు రిజర్వాయర్లు లేనప్పుడు ఈ పథకం వల్ల ఎవరికి, ఏం నష్టం వస్తుంది? ప్రజల దాహార్తిని తీర్చే ఇన్సూరెన్స్ లాంటి రాయలసీమ లిఫ్ట్ స్కీంను భూతద్దంలో చూపించడం భావ్యమా?

బాబు అధికారంలోకి రాగానే ఆపేశారు

దురదృష్టవశాత్తూ, దాదాపుగా పూర్తయిన రాయలసీమ లిఫ్ట్ పనులను చంద్రబాబుగారు అధికారంలోకి రాగానే, ఎక్కడ జగన్‌కు పేరువస్తుందోనని ఆపేశారు. ఈ పథకాన్ని పూర్తిచేయాల్సింది పోయి, ఎవరైనా అభ్యంతరం చెప్తే, దాని ఆవశ్యకతను బలంగా వినిపించాల్సిందిపోయి, హాట్‌లైన్ రాజకీయాలకోసం బలిపెట్టారు. ప్రస్తుతం ఎదుర్కొంటున్న కరువులాంటి విపత్కర పరిస్థితుల్లో హక్కుగా కేటాయించిన నీటిని కూడా వినియోగించుకునే అవకాశాన్ని దెబ్బతీసి, రాయలసీమ ప్రజల ప్రాణాధారానికే ఉరివేశాడు. ఎవరికీ నష్టం కలిగించని ఈ పథకంపై అనవసర ఆరోపణలు చేయడం సరికాదు.



వెన్నుపోటు పార్టీ అరాచకాలు ఇవిగో..

1. **అహోబిలం, నంద్యాల జిల్లా:** కాన్వాయ్ కింద మహిళ.. వైయస్సార్‌సీపీ వర్గీయులపై పోలింగ్ కేంద్రం దగ్గర టీడీపీ వర్గాలు రాళ్లు విసిరారు. ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ అనుచరులు రెచ్చిపోయారు. ఆమె కాన్వాయ్‌లోని వాహనం ఓ మహిళపైకి ఎక్కించారు. పోలీసుల సాయంతో ఆమెను బయటకు తీసి ఆసుపత్రికి తరలించారు. ఐదుగురు గాయపడ్డారు. ఒక మహిళ పరిస్థితి విషమంగా ఉంది.
2. **శ్రీరాంపురం, రెడ్డిగూడెం మండలం:** ఏజెంట్‌పై మూకుమ్మడి దాడి.. బూత్ దగ్గర వైయస్సార్‌సీపీ ఏజెంట్ వెల్ది రాంబాబును టీడీపీ నేత కేసుబాబు, ఆయన అనుచరులు దూషించి కొట్టారని పార్టీ శ్రేణులు వివరించాయి. రక్తగాయాలైన రాంబాబును ఆసుపత్రికి తరలించారు. దాడి తర్వాత బూత్‌లోకి వెళ్లిన వారిని పోలీసులు చెదరగొట్టారు.
3. **రౌతుకుంట, సంబేపల్లి మండలం:** సర్పంచ్ అభ్యర్థి ఆచూకీ కోసం నిలదీత.. వైయస్సార్‌సీపీ మద్దతుతో పోటీ చేస్తున్న వేణుగోపాల్‌రెడ్డి కనిపించకపోవడంతో ఆయన్ను అపహరించారంటూ మద్దతుదారులు సీఐని నిలదీశారు. సంబేపల్లిలో దళిత మహిళా అభ్యర్థులను, ఏజెంట్లను పోలింగ్ కేంద్రానికి వెళ్లకుండా అడ్డుకోవడంపై గ్రామస్థులు పోలీసులతో వాగ్వాదానికి దిగారు.
4. **కట్టకిందపల్లి, అనంతపురం రూరల్ —** గాయపడిన నాయకుడు ఆసుపత్రికి. టీడీపీ నాయకులతో జరిగిన ఘర్షణలో వైయస్సార్‌సీపీ నాయకుడు బోనగిరి చంద్రశేఖర్‌రెడ్డి గాయపడ్డారు. జనాన్ని చెదరగొట్టే సమయంలో పోలీసుల చేతిలోనూ ఆయనకు దెబ్బలు తగిలాయి. వీపుపై గాయాలతో ఆసుపత్రిలో చేరారు.
5. **నరసంపల్లి, కనగానపల్లి మండలం:** బ్యాలెట్ పెట్టెలో ఇంకు.. పోలింగ్ జరుగుతుండగా పెట్టెలో ఇంకు పోశారు. అధికారులు ఓటింగ్‌ను నిలిపివేశారు. పోలీసులు విచారణ చేపట్టారు. ఇదే ప్రాంతంలో పోలింగ్ చివరి గంటలో రాళ్ల దాడులు, రిగ్గింగ్‌పై వైయస్సార్‌సీపీ శ్రేణులు నిరసనకు దిగాయి.
6. **ప్రసన్నాయనపల్లి, రాప్తాడు మండలం:** బ్యాలెట్ పత్రాలు మాయం.. సిబ్బంది సంతకాలు చేస్తుండగా టీడీపీ నేతలు బ్యాలెట్ పత్రాలు తీసుకెళ్లారంటూ స్వతంత్ర అభ్యర్థి మహానందరెడ్డి అధికారులను నిలదీశారు. ఆ పత్రాలను చెల్లనివిగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఉన్నతాధికారులకు నివేదిక ఇస్తామని పోలింగ్ సిబ్బంది సమాధానమిచ్చారు.
7. **నాగసముద్రం నుంచి తగరకుంట వరకు, రాప్తాడు నియోజకవర్గం:** బెదిరింపులు, దాడులు.. నాగసముద్రంలో వైయస్సార్‌సీపీ మద్దతున్న అభ్యర్థికి ఓటేస్తే చంపుతామని బెదిరించారంటూ కార్యకర్తలు పరిటాల సునీత వర్గీయులను నిలదీశారు. కోనాపురం, పాతపాళ్యంలో ఏజెంట్లపై దాడులు జరిగాయి. తగరకుంటలో సర్పంచ్ అభ్యర్థి భర్తపై టీడీపీ వర్గీయులు చేయి చేసుకున్నారంటూ మద్దతుదారులు నిరసనకు దిగారు.
8. **ఊరందూరు, శ్రీకాళహస్తి; టి.కమ్మపల్లె, పుల్లంపేట:** ఏజెంట్లపై చేయి, నియామక పత్రాల చించివేత.. శ్రీకాళహస్తి ఎమ్మెల్యే స్వగ్రామం ఊరందూరు 34వ వార్డులో టీడీపీ నేత గిరి తమ ఏజెంట్ నవీన్ చెంపపై కొట్టి బయటకు గెంటేశారని వైయస్సార్‌సీపీ శ్రేణులు మండిపడ్డాయి. టి.కమ్మపల్లెలో తమ నియామక పత్రాలు చించేసి వెనక్కి పంపారంటూ ఏజెంట్లు పుల్లంపేట జాతీయ రహదారిపై బైఠాయించారు.
9. **కూచిపూడి, ప్రకాశం జిల్లా; గుంటుపాలెం, పల్నాడు జిల్లా:** ఓటర్లపై లాఠీలు, అభ్యర్థుల నిర్బంధం.. కూచిపూడిలో టీడీపీ ఏజెంట్లు చేతుల్లోంచి స్లిప్పులు లాక్కోవడాన్ని ఓటర్లు అడ్డుకున్నారు. గొడవలో పోలీసులు లాఠీఛార్జి చేశారు. గుంటుపాలెంలో అర్ధరాత్రి రెండు గంటలకు బైండోవర్ కేసుల పేరుతో సర్పంచ్, వార్డు అభ్యర్థులను స్టేషన్‌కు తరలించారు. వారిని విడిచిపెట్టాలంటూ గ్రామస్థులు స్టేషన్ ఎదుట నిరసనకు దిగారు.
10. **మాయలూరు, ఉయ్యాలవాడ మండలం, నంద్యాల జిల్లా :** టీడీపీ నేత భూమా విఖ్యాత్‌రెడ్డి పోలింగ్ కేంద్రానికి చేరుకున్న తర్వాత అక్కడ ఉద్రిక్తత నెలకొంది. ఎన్నికల అధికారులు పోలింగ్ నిలిపివేశారు. మరోవైపు మాజీ ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డిని పోలీసులు గృహనిర్బంధంలో ఉంచారు.
11. **గంటావారిపాలెం, పల్నాడు జిల్లా:** 14వ వార్డులో టీడీపీ వర్గీయులు వైయస్సార్‌సీపీ మద్దతున్న అభ్యర్థుల ఏజెంట్లపై దాడి చేశారు. వారిని కొట్టి బూత్ నుంచి బయటకు నెట్టేశారు.
12. **వెన్నూరు, కొండేపి మండలం, ప్రకాశం జిల్లా:** పోలింగ్ కేంద్రంలో ఉన్న వైయస్సార్‌సీపీ ఏజెంట్లను టీడీపీ వర్గీయులు బయటకు లాగేశారు.
13. **తాడేపల్లి, మంగళగిరి–తాడేపల్లి నగరపాలక సంస్థ:** వైయస్సార్‌సీపీ మేయర్ అభ్యర్థి చీఫ్ ఏజెంట్ వేమారెడ్డిని పోలీసులు పోలింగ్ కేంద్రం నుంచి బయటకు పంపారు. అదే కేంద్రం వద్ద టీడీపీ శ్రేణులు గుమిగూడాయి. అక్కడ వీడియో తీస్తున్న జర్నలిస్టును చిత్రీకరణ ఆపాలంటూ పోలీసులు హెచ్చరించారు.
14. **సర్వాయపాళెం, కావలి డివిజన్:** టీడీపీ మద్దతున్న సర్పంచ్ అభ్యర్థి సుస్మిత తరపున మండల కార్యదర్శి వెంకట్రావు పోలింగ్ బూత్‌కు చేరువలో ఓటర్లకు నగదు పంచారు.
15. **జి.కొండూరు మండలం, ఎన్టీఆర్ జిల్లా:** టీడీపీ మద్దతిచ్చిన సర్పంచ్ అభ్యర్థి తరపున ఆ పార్టీ నేతలు పోలింగ్ కేంద్రాల సమీపంలోనే ఓటర్లకు డబ్బులు పంచారు.
16. **బెస్తరపల్లి, కుందుర్పి మండలం, అనంతపురం జిల్లా:** వైయస్సార్‌సీపీ మద్దతుదారులు భాస్కర్, మల్లమ్మలకు చెందిన గడ్డివాము వ్యవసాయ భూమిలోనే కాలిపోయింది. దాదాపు రూ.5 లక్షల నష్టం వాటిల్లిందని బాధితులు వాపోయారు. రాజకీయ కక్షతో నిప్పుపెట్టారని టీడీపీ మద్దతుదారులపై అనుమానం వ్యక్తం చేశారు.
17. **వసనాడు, కుప్పం మండలం, చిత్తూరు జిల్లా:** పోటీలో ఉన్న పద్మావతమ్మకు కేటాయించిన గుర్తు ఎదురుగా నామినేషన్ ఉపసంహరించుకున్న మరో అభ్యర్థి పేరు పెట్టారు. పోలింగ్‌కు కొద్ది గంటల ముందు గుర్తు ఒకరిది, పేరు మరొకరిది కావడంపై అభ్యర్థులు అధికారులను నిలదీశారు.





శ్రీ సత్యసాయి జిల్లా కనగానపల్లి మండలం నరసంపల్లి పంచాయతీ లో 6, 8 వార్డు నెంబర్ల బూతులలో బ్యాలెట్ బాక్స్ లోకి ఇంకు పోసిన ఇద్దరు దుండగులు.. నిలిచిపోయిన పోలింగ్.

రాజ్యాంగ దినోత్సవాన.. రెడ్‌బుక్ టెర్రర్!

రాజ్యాంగ దినోత్సవాన రక్షణ కరువు

అహోబిలంలో పోలింగ్ కేంద్రం వద్ద టీడీపీ ఎమ్మెల్యే అఖిలప్రియ కాన్వాయ్‌లోని వాహనం ఓ మహిళపైకి ఎక్కించారు. ఆమెను బయటకు తీసేందుకు పోలీసులు సాయం చేయాల్సి వచ్చింది. ఎన్టీఆర్ జిల్లా శ్రీరాంపురంలో బూత్ దగ్గర ఏజెంట్‌గా కూర్చున్న వెల్ది రాంబాబు రక్తగాయాలతో ఆసుపత్రి పాలయ్యారు. అన్నమయ్య జిల్లా రౌతుకుంటలో ఓటింగ్ వేళ తమ సర్పంచ్ అభ్యర్థి ఎక్కడున్నారో చెప్పాలంటూ గ్రామస్థులు సీఐని చుట్టుముట్టారు. రాజ్యాంగ దినోత్సవాన ఒక ఊరిలో మహిళ ప్రాణం కోసం, మరో ఊరిలో ఏజెంట్ రక్షణ కోసం, ఇంకో ఊరిలో అసలు అభ్యర్థి ఆచూకీ కోసం నిలదీయాల్సి వచ్చింది. తొలి విడతలో 3,240 గ్రామ పంచాయతీలతో పాటు నాలుగు నగరపాలక సంస్థలు, 19 మున్సిపాలిటీల్లో గురువారం పోలింగ్ జరిగింది. పల్నాడు జిల్లా జొన్నలగడ్డలో తమను బయటకు పంపి లోపల టీడీపీ ఏజెంట్లు రిగ్గింగ్ చేస్తున్నారంటూ మహిళలు ధర్నాకు దిగారు. గన్నవరం బాలుర హైస్కూల్ దగ్గర రిగ్గింగ్ చేస్తున్నారంటూ వైయస్సార్‌సీపీ నాయకులు ఆందోళనకు దిగారు. రేణిగుంటలో జనసేన ఏజెంట్లను బయటకు పంపి టీడీపీకి వెసులుబాటు కల్పిస్తున్నారంటూ ఆ పార్టీ నేత వినుత కోట పోలీసులను నిలదీశారు. ప్రసన్నాయనపల్లిలో స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థి మహానందరెడ్డి అధికారులను నిలదీశారు. సిబ్బంది సంతకాలు చేస్తుండగా బయటకు వెళ్లిన బ్యాలెట్ పత్రాలను రద్దు చేస్తారా? అని మండిపడ్డారు.



నంద్యాల జిల్లా కానాల గ్రామంలో పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లకు ప్రలోభాలకు గురి చేస్తున్న మున్సిపల్ చైర్మన్.. పట్టించుకోని పోలీసు అధికారులు



అన్నమయ్య జిల్లా శేట్టిపల్లిలో వైయస్సార్ సీపీ మాజీ ZPTC గోర్ల ఉపేంద్రరెడ్డిని అక్రమంగా అరెస్టు చేయడంపై తిరగబడిని గ్రామస్తులు, జీపు ఎక్కి కూర్చున్న మహిళా ఓటర్లు

రాజ్యాంగ దినోత్సవాన.. రెడ్‌బుక్ టెర్రర్!

రిగ్గింగ్‌ను అడ్డుకున్న మహిళలు

రిగ్గింగ్ ప్రయత్నాన్ని మహిళలు పలుచోట్ల అడ్డుకున్నారు. గొట్లూరులో మంత్రి సత్యకుమార్ పీఏ హరీష్ రిగ్గింగ్‌కు ప్రయత్నించారంటూ మహిళలు అడ్డుకున్నారు. తాడిగడప మున్సిపాలిటీ 24వ వార్డులోని 76, 77 బూత్‌లలో దొంగ ఓట్లు వేయించే ప్రయత్నాన్ని వైయస్సార్‌సీపీ ఏజెంట్లు అడ్డుకున్నారు. సిద్ధవటం మండలం ఉప్పరపల్లిలో దొంగ ఓట్లు వేసేందుకు వచ్చారన్న అనుమానంతో కొందరిని పోలీసులు స్టేషన్‌కు తరలించారు. బి.కొత్తకోటలో బయటి నుంచి వచ్చినవారిని మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి ఖలీల్ అహ్మద్ ప్రశ్నించారు. రేణిగుంటలో జనసేన ఏజెంట్లను బయటకు పంపి టీడీపీ రిగ్గింగ్‌కు అవకాశం కల్పిస్తున్నారంటూ వినుత కోట పోలీసులను నిలదీశారు.

రాజ్యాంగ దినోత్సవాన రక్తపాతమా?

రాజ్యాంగ దినోత్సవాన ఓటు హక్కును హరించిన చంద్రబాబు ప్రభుత్వంపై ప్రజలు తీవ్రంగా మండిపడుతున్నారు. రిగ్గింగ్, దాడులు, దౌర్జన్యాలపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. బూత్ దగ్గర తన బాధ్యత నిర్వర్తించేందుకు వెళ్లిన మనిషి రక్తగాయాలతో ఆసుపత్రికి పోవాల్సిన దుస్థితి రావడం రాజ్యాంగం తలదించుకునేలా చేస్తోందని ఆవేదన వ్యక్తమవుతోంది. ఏజెంట్లను గెంటేయడం, దాడులు చేయడం, దౌర్జన్యంగా రిగ్గింగ్ చేయడం, ఓటు హక్కును హరించడం లాంటి తీవ్రమైన దుర్మార్గాలకు పాల్పడటంపై రాష్ట్రవ్యాప్తంగా ప్రజాగ్రహం పెల్లుబుకుతోంది. దాడి చేసినవారిపైనా, విధి నిర్వహణను విస్మరించిన అధికారులపైనా చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.



రాప్తాడు నియోజకవర్గంలోని కనగానపల్లి, నరసంపల్లి పోలింగ్ కేంద్రాల వద్ద వైఎస్సార్‌సీపీ శ్రేణులపై టీడీపీ శ్రేణుల రాళ్లదాడి. రిగ్గింగ్‌ను అడ్డుకునేందుకు ప్రయత్నించిన మహిళలను బలవంతంగా బయటకు నెట్టిన పోలీసులు.



రాప్తాడు నియోజకవర్గం కోనాపురం, పాతపాళ్యం, నరసంపల్లి గ్రామాల్లో టీడీపీ ఎమ్మెల్యే పరిటాల సునీత వర్గీయుల దాష్టీకం... తగరకుంటలో వైఎస్సార్ సీపీ సర్పంచ్ అభ్యర్థి భర్తపై టీడీపీ గూండాల దాడి. గ్రామస్తుల నిరసన







అనంతపురం రూరల్ మండలం కట్ట కిందపల్లి గ్రామంలో టిడిపి నాయకుల దాడిలో గాయపడిన గ్రామానికి చెందిన వైఎస్ఆర్సీపీ నాయకుడు బోనగిరి చంద్రశేఖర్ రెడ్డి

రిగ్గింగ్, దొంగ ఓట్లు ఎక్కడెక్కడంటే..

ప్రాంతం	బూత్ వద్ద వివాదం
జొన్నలగడ్డ, నరసరావుపేట మండలం	తమను లోపలికి రానివ్వకుండా టీడీపీ ఏజెంట్లు రిగ్గింగ్ చేస్తున్నారని వైయస్సార్‌సీపీ మహిళా ఏజెంట్లు ధర్నాకు దిగారు. పోలీసులతో ఘర్షణ తర్వాత లాఠీఛార్జి జరిగింది.
వెల్లటూరు, బొల్లాపల్లి మండలం	వినుకొండ నుంచి వచ్చిన టీడీపీ వర్గీయులు బూత్‌లలోకి వెళ్లి రిగ్గింగ్ చేస్తున్నారంటూ గ్రామస్థులు వారిని అడ్డుకున్నారు.
రామగిరి, కనగానపల్లి మండలాలు	ఏజెంట్లను బయటకు పంపి టీడీపీ వర్గీయులు రిగ్గింగ్ చేశారంటూ ఓటర్లు కేంద్రాల వద్ద బైఠాయించారు. కనగానపల్లి, నరసంపల్లి కేంద్రాల్లో రిగ్గింగ్‌ను వైయస్సార్‌సీపీ శ్రేణులు ప్రత్యేకంగా ప్రస్తావించాయి.
బుక్కచర్ల, రాప్తాడు నియోజకవర్గం	వైయస్సార్‌సీపీ ఏజెంట్లను పోలీసులు స్టేషన్‌కు తరలించారు. ఏజెంట్లను తీసుకెళ్లి టీడీపీ రిగ్గింగ్‌కు ఎలా అవకాశం కల్పిస్తారంటూ వైయస్సార్‌సీపీ నేత నల్లపరెడ్డి పోలీసులను నిలదీశారు.
హుస్సేన్‌పురం, వెలిగండ్ల మండలం	వైయస్సార్‌సీపీ ఏజెంట్లను బయటకు పంపి సీఐ రామకోటయ్య దగ్గరుండి 30 ఓట్లు వేయించారని వైయస్సార్‌సీపీ ధ్వజమెత్తింది.
గన్నవరం, కృష్ణా జిల్లా	బాలుర హైస్కూల్ బూత్‌లో టీడీపీ ఏజెంట్లు రిగ్గింగ్ చేస్తున్నారంటూ వైయస్సార్‌సీపీ నేతలు ఆందోళనకు దిగారు. మాజీ ఎమ్మెల్యే వంశీ కేంద్రానికి చేరుకున్నారు. పోలీసులు కార్యకర్తలను చెదరగొట్టారు.
పాదిలి నగర పంచాయతీ	కందుల రోహిత్‌రెడ్డి అనుచరులతో కలిసి రిగ్గింగ్‌కు పాల్పడ్డారని, తమ కార్యకర్తలపై దాడి చేశారని వైయస్సార్‌సీపీ వర్గాలు పేర్కొన్నాయి.
అనంతపురం రూరల్, రాజీవ్ కాలనీ	రూరల్ పంచాయతీలో నకిలీ ఓటరు కార్డులతో టీడీపీ వర్గీయులు ఓట్లు వేశారంటూ వైయస్సార్‌సీపీ నేతలు ప్రశ్నించారు. రాజీవ్ కాలనీలో దొంగ ఓట్లపై ఇరుపార్టీల కార్యకర్తల మధ్య తోపులాట జరిగింది.
ఆలూరు, కర్నూలు జిల్లా	జిల్లా పరిషత్ హైస్కూల్ బూత్‌లో దొంగ ఓట్లు వేసి వేలిపై సిరా గుర్తులు చెరిపేస్తున్నారంటూ వైయస్సార్‌సీపీ నాయకులు వీడియో తీశారు. చిత్రీకరణను టీడీపీ వర్గీయులు అడ్డుకున్నారు.
పెదముషిడివాడ, పరవాడ మండలం	దొంగ ఓట్ల వ్యవహారంలో ఇద్దరు మహిళలను పోలీసులు పరవాడ స్టేషన్‌కు తరలించారు.
నీలకంఠపురం, బుచ్చయ్యపేట మండలం	పోలింగ్ సిబ్బందే ఇతరుల ఓట్లు వేశారంటూ ఏజెంట్లు అధికారులను నిలదీశారు.

రాజ్యాంగ దినోత్సవాన.. రెడ్‌బుక్ టెర్రర్!



అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం నియోజకవర్గం బ్రహ్మసముద్రం మండల పరిధిలోని సంతే కొండాపురం గ్రామపంచాయతీ పోలింగ్ కేంద్రంలో హల్ చల్ చేస్తున్న ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు అనుచరులు



బి కొత్తకోట మున్సిపల్ ఎన్నికల్లో దొంగ ఓట్లు వేయడానికి బుర్కా ధరించి బయటి నుంచి వచ్చిన మహిళల వివరాలు తెలుసుకుంటున్న వైయస్సార్ సీపీ మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి ఖలీల్ అహ్మద్



నంద్యాల జిల్లా అహోబిలంలో ఎమ్మెల్యే అఖిల ప్రియ అరాచకం. మహిళలపై దూసుకెళ్లిన అఖిల ప్రియ కాన్వాయ్. ఐదుగురికి గాయాలు..ఒకరి పరిస్థితి విషమం.. కారుకింద ఇరుక్కున్న మహిళను బయటికి లాగుతున్న పోలీసులు, స్థానికులు



రాజమండ్రి మల్లయ్యపేట బూత్ వద్ద బీజేపీ ఎమ్మెల్సీ సోము వీర్రాజు హంగామా.
రెండు తొడలు కొట్టి సవాల్ చేసిన వీర్రాజు



నరసరావుపేట నియోజకవర్గం జొన్నలగడ్డ లో పోలింగ్ బూత్ లోకి ఎవ్వరినీ వెళ్లనివ్వకుండా టీడీపీ నాయకులు అడ్డుకుంటున్నారని వైయస్సార్ సీపీ శ్రేణుల ఆందోలన



మంగళగిరి నియోజకవర్గం తాడేపల్లిలోని గుడ్ న్యూస్ ఇంగ్లీష్ హై స్కూల్ వద్ద వైయస్సార్ సీపీ నాయకుడు దొంతిరెడ్డి వేమారెడ్డిని పోలింగ్ బూత్ నుంచి బయటకు నెట్టేస్తున్న పోలీసులు.



గుర్రాజుపాలెం గ్రామంలో వైయస్సార్సీపీ నాయకుడు బబ్బూరి దుర్గపై టీడీపీ నాయకుల దాడి



అన్నమయ్య జిల్లా సంబేపల్లి మండల పరిధిలోని రెడ్డివారి పల్లి గ్రామం రాజవారిపల్లె పోలింగ్ కేంద్రంలో టీడీపీ మూకల దాడులు.. మాజీ సర్పంచ్ యువరాజుకు గాయాలు..



రాజ్యాంగమే భారత ప్రజాస్వామ్యానికి అసలైన ఆత్మ

- **మాజీ సీఎం వైయస్ జగన్ మోహన్ రెడ్డి ట్వీట్**

తాడేపల్లి: భారత రాజ్యాంగ ఆమోద దినోత్సవం సందర్భం గా వైయస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి ట్వీట్ చేశారు. స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం, సామాజిక న్యాయం..భారత రాజ్యాంగానికి నాలుగు మూలస్తంభాలు. దేశానికి దిశానిర్దేశం చేస్తున్న రాజ్యాంగమే భారత ప్రజాస్వామ్యానికి అసలైన ఆత్మ'' అని వైయస్ జగన్ పేర్కొన్నారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్, రాజ్యాంగ పరిషత్ సభ్యులకు నిజమైన నివాళి మాటల్లో కాదు..రాజ్యాంగ స్ఫూర్తిని ఆచరణలో చూపించడంలోనే ఉంది.ప్రతి భారతీయుడి రాజ్యాంగ హక్కులను కాపాడేందుకు నిరంతరం పోరాడాలి. ప్రజాస్వామ్యంలో పారదర్శకత, జవాబుదారీతనం తప్పనిసరిగా ఉండాలి. రాజ్యాంగ విలువలను పరిరక్షించడం ప్రతి పౌరుడి బాధ్యత. రాజ్యాంగ హక్కులకు భంగం కలగకుండా చూడటమే అంబేద్కర్ ఆశయాలకు నిజమైన గౌరవం'' అని వైయస్ జగన్ ట్వీట్ చేశారు.

శ్రీకాళహస్తిలో ప్రజాస్వామ్యం ఖూనీ

- **వైయస్ఆర్‌సీపీ నాయకుల అక్రమ అరెస్టులు, నిర్బంధాలు ఆపాలి: ఎంపీ గురుమూర్తి**



శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి మున్సిపల్ ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం పోలీసు వ్యవస్థను ఉపయోగించుకుని వైయస్ఆర్‌సీపీ నాయకులు, కార్యకర్తలను అక్రమంగా అరెస్టులు చేయిస్తూ, పోలింగ్ ఏజెంట్లను విధులకు దూరంగా ఉంచుతోందని తిరుపతి ఎంపీ డా. మద్దిల గురుమూర్తి మండిపడ్డారు. శ్రీకాళహస్తిలోని వైయస్ఆర్‌సీపీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ ఉదయం 6 గంటల నుంచే ప్రతిపక్ష నాయకులను లక్ష్యంగా చేసుకుని నిర్బంధాలు ప్రారంభించారని తెలిపారు. వైయస్ఆర్‌సీపీ మైనారిటీ నాయకుడు పఠాన్ ఫరీద్‌తో పాటు పార్టీ నేతలు రామచంద్రారెడ్డి, సిరి నాగేశ్వరరావు, పగడాల రాజులను పోలీసులు నిర్బంధించారని ఎంపీ పేర్కొన్నారు. మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదనరెడ్డి ఓటు వేసేందుకు పోలింగ్ కేంద్రానికి వెళ్లినా అక్కడి నుంచి వెళ్లిపోవాలని పోలీసులు ఆదేశించడం దారుణమన్నారు.

పోలింగ్ కేంద్రాల వద్ద వైయస్ఆర్‌సీపీకి అడ్డంకులు

20, 26వ వార్డుల పరిధిలో బయటి ప్రాంతాల నుంచి సుమారు 200 మంది వ్యక్తులు గుమిగూడి వైయస్ఆర్‌సీపీ నాయకులు,కార్యకర్తలను పోలింగ్ కేంద్రాల వద్దకు రానీయకుండా అడ్డుకుంటున్నారని ఫిర్యాదులు అందాయని గురుమూర్తి తెలిపారు. 34వ వార్డులో పోలింగ్ ఏజెంట్ నవీన్‌ను కొట్టి బయటకు పంపించారని పేర్కొన్నారు. శరవణతో పాటు ఆరుగురు ముఖ్య నాయకులకు బైండోవర్ నోటీసులు ఇచ్చి పట్టణంలో ఉండకూడదంటూ పోలీసులు హెచ్చరిస్తున్నారని ఎంపీ తెలిపారు. సూరా సురేష్, పఠాన్ ఫరీద్, షేక్ మహమ్మద్ బాషా తదితర నాయకులను కూడా లక్ష్యంగా చేసుకుంటున్నారని పేర్కొన్నారు. వైయస్ఆర్‌సీపీ జనరల్ పోలింగ్ ఏజెంట్ నియామక పత్రాల విషయంలోనూ అధికారులు ఇబ్బందులు సృష్టించారని, జిల్లా కలెక్టర్ జోక్యంతో అనుమతి లభించిందన్నారు.

భయరహితంగా ఓటు వేసే అవకాశం కల్పించాలి

ప్రజలు ఎలాంటి భయాందోళనలు లేకుండా ఓటు హక్కు వినియోగించుకునే పరిస్థితులు కల్పించాలని గురుమూర్తి కోరారు. పోలీసు అధికారులు అధికార పార్టీ ఒత్తిళ్లకు తలొగ్గకుండా చట్ట ప్రకారం వ్యవహరించాలని, నిర్బంధంలో ఉన్న వైయస్ఆర్‌సీపీ నాయకులను విడుదల చేయాలని కోరారు. పోలింగ్ కేంద్రాల వద్ద అక్రమాలపై వచ్చిన ఫిర్యాదులను ఎన్నికల సంఘం, జిల్లా ఎన్నికల అధికారులు తక్షణమే పరిశీలించాలని స్పష్టం చేశారు. అక్రమాలు కొనసాగితే వైయస్ఆర్‌సీపీ ప్రజాస్వామ్యబద్ధంగా ఆందోళన చేపడుతుందని ఎంపీ గురుమూర్తి స్పష్టం చేశారు. శ్రీకాళహస్తి మున్సిపల్ ఎన్నికలను ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు ఎన్నికల సంఘం చర్యలు తీసుకోవాలని కోరారు

అంబేద్కర్ రాజ్యాంగ స్ఫూర్తి.. వైయస్ జగన్ పాలనకు మార్గదర్శకం

- **కూటమి పాలనలో మాత్రం రాజ్యాంగానికి తూట్లు.. రెడ్‌బుక్‌కు పెద్దపీట**
- **వైయస్ఆర్‌సీపీ నేతల ధ్వజం**



తాడేపల్లి: రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా మాజీ ముఖ్యమంత్రి శ్రీ వైయస్ జగన్ మోహన్ రెడ్డి గారి పాలన సాగిందని, రాజ్యాంగం కల్పించిన సమానత్వం, సామాజిక న్యాయం, హక్కుల పరిరక్షణకు ప్రాధాన్యత ఇచ్చారని వైయస్ఆర్‌సీపీ నేతలు స్పష్టం చేశారు. అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా పాలన సాగుతోందని, ప్రజాస్వామ్య వ్యవస్థలను బలహీనపరుస్తూ రెడ్‌బుక్ విధానాలకు పెద్దపీట వేస్తోందని మండిపడ్డారు. రాజ్యాంగాన్ని గౌరవిస్తూ ప్రజల హక్కులను కాపాడాల్సిన ప్రభుత్వం, అంబేద్కర్ ఆశయాలను విస్మరించడం సరికాదని పేర్కొన్నారు. పార్టీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన భారత రాజ్యాంగ ఆమోద దినోత్సవం కార్యక్రమంలో పార్టీ నేతలు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన చేసిన కృషిని నేతలు కొనియాడారు. వైయస్ఆర్‌సీపీ నేతలు ఎవరెవరు ఏమన్నారంటే..

రాష్ట్రంలో నారా లోకేష్ రెడ్‌బుక్ రాజ్యాంగం అమలు: వెలంపల్లి శ్రీనివాసరావు, మాజీ మంత్రి

కూటమి ప్రభుత్వం భారత రాజ్యాంగాన్ని పక్కనపెట్టి నారా లోకేష్ రెడ్‌బుక్ రాజ్యాంగాన్ని అమలు చేస్తోంది. స్థానిక సంస్థల ఎన్నికల్లో బలపంతపు ఏకగ్రీవాలు చేస్తూ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసే పరిస్థితులు తీసుకొచ్చారు. సుప్రీంకోర్టు, హైకోర్టు ఆదేశాలను సైతం లెక్కచేయకుండా పాలన సాగిస్తున్నారు. 2024 నుంచి అంబేద్కర్ రాజ్యాంగానికి బదులు రెడ్‌బుక్ విధానాలే అమలవుతున్నాయి. చంద్రబాబు నాయుడు రాజ్యాంగాన్ని ఒకసారి చదివి గౌరవించాలి. 2019-24 మధ్య శ్రీ వైయస్ జగన్ గారి పాలనలో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలు, మహిళలకు రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణంగా అవకాశాలు, పదవులు, రిజర్వేషన్లు కల్పించారు. ఈ రాష్ట్రంలో రాజ్యాంగ పాలన తిరిగి రావాలంటే అది వైయస్ జగన్‌తోనే సాధ్యం. ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు కేంద్ర ప్రభుత్వం కూడా జోక్యం చేసుకోవాలి.

అంబేద్కర్ రాజ్యాంగమే దేశాభివృద్ధికి పునాది: మురుగుడి హనుమంతరావు, ఎమ్మెల్సీ

డాక్టర్ బీఆర్ అంబేద్కర్ నాయకత్వంలో రూపొందిన రాజ్యాంగం దేశ భవిష్యత్తు, అభివృద్ధికి పునాది వేసింది. సరైన విద్య, సాగునీరు, తాగునీరు కూడా లేని నాటి పరిస్థితుల నుంచి దేశాన్ని ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి చేసే దిశగా పంచవర్ష ప్రణాళికలు, సాగునీటి ప్రాజెక్టులు, పరిశ్రమలు ముందుకు వచ్చాయి. రిజర్వేషన్ల ద్వారా అట్టడుగున ఉన్న ప్రజలను పైకి తీసుకురావాలన్న అంబేద్కర్ ఆలోచన దేశాన్ని ఈ స్థాయికి తీసుకొచ్చింది. ప్రపంచంలో గుర్తింపు పొందిన దేశంగా భారత్ ఎదిగింది. అయితే ప్రస్తుతం ప్రాంతీయ తత్వాలు, రాజకీయ మార్పుల వల్ల దేశ భవిష్యత్తుకు ఇబ్బందులు తలెత్తకుండా ప్రజలు తమ బాధ్యతను గుర్తించాలి. రాజ్యాంగ ఆమోద దినోత్సవాన్ని గౌరవిస్తూ దేశ అభివృద్ధి, రాజ్యాంగ స్ఫూర్తి కోసం ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలి.

- అంబేద్కర్ ఆశయాలను ఆచరణలో చూపించిన నాయకుడు వైయస్ జగన్: కల్పలతారెడ్డి, ఎమ్మెల్సీ

డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ప్రతి ఒక్కరికీ సమాన హక్కులు, విద్య, సామాజిక న్యాయం అందాలనే లక్ష్యంతో రాజ్యాంగాన్ని రచించారు. అట్టడుగున ఉన్న ప్రతి ఒక్కరినీ పైకి తీసుకురావడం, కులమత భేదాలు లేకుండా సమాన అవకాశాలు కల్పించడం ఆయన ఆశయం. వైయస్ జగన్ పాలనలో పేదలు, విద్య, వైద్యం, వ్యవసాయానికి ప్రాధాన్యత ఇవ్వడంతో పాటు మహిళలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించి అంబేద్కర్ ఆలోచనలను ఆచరణలో చూపించారు. కానీ కూటమి ప్రభుత్వం రాజ్యాంగ స్ఫూర్తిని పక్కనపెట్టి రాష్ట్రాన్ని అశాంతి, అరాచక పరిస్థితుల వైపు తీసుకెళ్తోంది. విజయవాడలోని అంబేద్కర్ విగ్రహాన్ని ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి సందర్శించారా? అంబేద్కర్ ఆశయాలను గౌరవిస్తూ పాలన సాగిస్తున్నామని చెప్పుకునే వారు కనీసం ఆయన విగ్రహాన్ని సందర్శించి నివాళులర్పించారా?.

అంబేద్కర్ ఆశయాలు, రాజ్యాంగ స్ఫూర్తి నిలవాలంటే వైయస్ జగన్ నాయకత్వం మళ్లీ రావాలి : టీజేఆర్ సుధాకర్‌బాబు, వైయస్సార్‌సీపీ ఎస్సీ విభాగం రాష్ట్ర అధ్యక్షుడు

ఆంధ్రప్రదేశ్‌లో అంబేద్కర్ రాజ్యాంగానికి బదులుగా రెడ్‌బుక్ రాజ్యాంగం, పోలీసు రాజ్యాంగం నడుస్తున్న పరిస్థితి కనిపిస్తోంది. కుల, కార్పొరేట్ ఆధిపత్యాన్ని పెంచే విధానాలతో ప్రజాస్వామ్య వ్యవస్థలను బలహీనపరుస్తున్నారు. వైయస్ఆర్‌సీపీ శ్రేణులపై అక్రమ కేసులు, దాడులు, నామినేషన్ల అడ్డగింతలు, ఓటర్లను భయపెట్టే చర్యలు కొనసాగుతున్నాయి. శ్రీ వైయస్ జగన్ గారి పాలనలో సామాజిక, ఆర్థిక, రాజకీయ న్యాయానికి ప్రాధాన్యత ఇచ్చారు. మహిళలకు 50 శాతం రిజర్వేషన్లు, గ్రామస్వరాజ్యం, రైతు భరోసా కేంద్రాలు, డిజిటల్ లైబ్రరీలు, నాడు-నేడు, ఆస్పత్రులు, పోర్టుల వంటి కార్యక్రమాలతో అంబేద్కర్ ఆశయాలను ఆచరణలో చూపించారు. విజయవాడలో వైయస్ జగన్ ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహాన్ని చంద్రబాబు ప్రభుత్వం కనీసం పట్టించుకోకపోవడం వివక్ష కాదా? అంబేద్కర్ ఆశయాలు, రాజ్యాంగ స్ఫూర్తి నిలవాలంటే వైయస్ జగన్ నాయకత్వం మళ్లీ రావాలి.

చంద్రబాబు పాలనలో కుప్పకూలిన రాజ్యాంగ వ్యవస్థలు : కొమ్మూరి కనకారావు, వైయస్సార్‌సీపీ ఎస్సీ విభాగం రాష్ట్ర వర్కింగ్ అధ్యక్షుడు

విభిన్న సంస్కృతులు, భాషలు, మతాలు, ప్రాంతాలతో కూడిన భారతదేశాన్ని ఒక్కటిగా నిలిపిన గొప్ప శక్తి రాజ్యాంగం. అంబేద్కర్ స్ఫూర్తితో రూపొందిన రాజ్యాంగం కళ్లముందే బలహీనపడుతున్న పరిస్థితి ఆంధ్రప్రదేశ్‌లో కనిపిస్తోంది. రాజ్యాంగబద్ధంగా పనిచేయాల్సిన పోలీసు వ్యవస్థ, ఎన్నికల కమిషన్ వంటి సంస్థలను పక్కనపెట్టి ఎన్నికల్లో రెడ్‌బుక్ విధానాలను అమలు చేస్తున్నారు. కూటమి పాలనలో అట్టడుగు వర్గాల్లో అభద్రత పెరిగింది. వైయస్ జగన్ పాలనలో పేదలు, మహిళలు, రైతులకు విద్య, వైద్యం, ఆత్మగౌరవం లభించాయి. ఇప్పుడు రైతులు కన్నీళ్లు పెట్టుకునే పరిస్థితి వచ్చింది. రాజ్యాంగాన్ని రక్షించి దానికి అర్థం తీసుకురావాలంటే ఆంధ్రప్రదేశ్‌లో వైయస్ జగన్ తిరిగి రావాల్సిందే. అప్పుడే అంబేద్కర్ ఆశయాలకు నిజమైన గౌరవం లభిస్తుంది.

- రాజ్యాంగం గాడిలో పడాలంటే వైయస్ జగన్ పాలన మళ్లీ రావాలి: నందిగం సురేష్, మాజీ ఎంపీ

భారత రాజ్యాంగాన్ని ప్రపంచ దేశాలు సైతం గౌరవిస్తుంటే ఆంధ్రప్రదేశ్‌లో మాత్రం దాన్ని పక్కనపెట్టి విధ్వంసకర వాతావరణంతో పాలన సాగిస్తున్నారు. విజయవాడ నడిబొడ్డున వైయస్ జగన్ అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయడానికి ఎన్నో అడ్డంకులు వచ్చినా వెనక్కి తగ్గకుండా ఆ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. ఆ విగ్రహంపై జరిగిన దాడులను ప్రజలు మర్చిపోలేదు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీల్లో కనీసం 10 శాతం కూడా నెరవేర్చకుండా, ప్రశ్నించే ప్రజలపై దాడులు, కేసులు, బెదిరింపులు చేస్తోంది. స్థానిక ఎన్నికల్లో నామినేషన్ పత్రాలు చింపడం, అభ్యర్థులను కొట్టడం, మహిళలను సైతం బెదిరించడం వంటి ఘటనలు కొనసాగుతున్నాయి. రాష్ట్రంలో రాజ్యాంగం, శాంతిభద్రతలు, మహిళల రక్షణ తిరిగి గాడిలో పడాలంటే వైయస్ జగన్ ముఖ్యమంత్రి కావాలి. అప్పుడే డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కన్న కలలు నిజమవుతాయి.

కార్యక్రమంలో గ్రీవెన్స్ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు అంకంరెడ్డి నారాయణమూర్తి, ఎంప్లాయిస్ అండ్ పెన్షనర్స్ విభాగం రాష్ట్ర అధ్యక్షుడు నలమారు చంద్రశేఖర్‌రెడ్డి, అధికార ప్రతినిధులు నాగ మల్లేశ్వరి, బీవై రామయ్య, షరీఫ్, రాష్ట్ర సూర్ బాషా/దూదేకుల విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ దస్తగిరి, యోహాన్ రాజు తదితరులు పాల్గొన్నారు.

మాజీ మంత్రి ధర్మాన ప్రసాదరావు హౌస్ అరెస్ట్

- **మున్సిపల్ ఎన్నికల వేళ వైయస్ఆర్సీపీ నేతలు, ఏజెంట్లపై ఆంక్షలు.. పలుచోట్ల ఉద్రిక్తత**



శ్రీకాకుళం: రాష్ట్రంలో రెండో విడత మున్సిపల్ ఎన్నికల పోలింగ్ కొనసాగుతున్న వేళ శ్రీకాకుళంలో మాజీ మంత్రి ధర్మాన ప్రసాదరావును పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు. కార్పొరేషన్ ఎన్నికలకు వైయస్ఆర్సీపీ జనరల్ ఏజెంట్గా ఉన్న ఆయనను బయటకు వెళ్లకుండా అడ్డుకోవడంపై పోలీసులతో వాగ్వాదం చోటుచేసుకుంది. ఇద్దరు వైయస్ఆర్సీపీ నేతలను అదుపులోకి తీసుకుని ఎచ్చెర్ల పోలీస్స్టేషన్కు తరలించారు.

శ్రీకాళహస్తిలోనూ వైయస్ఆర్సీపీ ఏజెంట్లు, నేతలపై ఆంక్షలు కొనసాగుతున్నాయని మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్రెడ్డి తెలిపారు. 18వ వార్డులో వైయస్ఆర్సీపీ ఏజెంట్ ఫరీద్ను అరెస్ట్ చేయడంతో పాటు 24, 26వ వార్డుల్లో ఏజెంట్లను బయటకు పంపించారని పేర్కొన్నారు. ఊరందూరులో వైయస్ఆర్సీపీ ఏజెంట్ నవీన్పై దాడి జరిగిందని, ఐదుగురు ఏజెంట్లను అరెస్ట్ చేశారని తెలిపారు.

నెల్లూరు జిల్లాలో కావలి, గూడూరు మున్సిపల్ ఎన్నికల పోలింగ్ సందర్భంగా వైయస్ఆర్సీపీ ఏజెంట్లను అడ్డుకున్నారని, కావలి రూరల్ మండలం చెన్నెపాళెంలో వైయస్ఆర్సీపీ నేత ప్రసాద్ను కిడ్నాప్ చేశారని పార్టీ నేతలు ఆరోపించారు. కావలి ప్రాంతంలో ముఖ్య నేతలను హౌస్ అరెస్ట్ చేసి, బెదిరింపులకు పాల్పడుతున్నారని పేర్కొన్నారు.

సంధ్యాలలో కానాల గ్రామంలోని పోలింగ్ కేంద్రాల వద్ద మున్సిపల్ చైర్మన్ డాక్టర్ బాబన్ ఎన్నికల కోడ్ను ఉల్లంఘిస్తూ ఓటర్లను ప్రలోభపెడుతున్నారని వైయస్ఆర్సీపీ వర్గాలు ఆరోపించాయి. పోలీసులు పట్టించుకోవడం లేదని పేర్కొన్నారు.

తాడేపల్లిగూడెం 10వ వార్డులో వైయస్ఆర్సీపీ నాయకుడు వడ్డి రఘురామ్ నాయుడు ఓటు హక్కు వినియోగించుకున్నారు. ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.

విజయనగరం జిల్లాలో 21 ఏళ్ల తర్వాత రాజాం పురపాలక ఎన్నికలు జరుగుతున్నాయి. ఉదయం 7 గంటలకు పోలింగ్ ప్రారంభమై సాయంత్రం 5 గంటల వరకు కొనసాగుతోంది. సమస్యాత్మక ప్రాంతాల్లో ప్రత్యేక భద్రతా చర్యలు చేపట్టారు. శ్రీకాకుళం, తిరుపతి, నెల్లూరు తదితర జిల్లాల్లో చోటుచేసుకున్న పరిణామాలతో రెండో విడత మున్సిపల్ ఎన్నికల వేళ రాజకీయ వేడి కొనసాగుతోంది.



రాజ్యాంగ హక్కులతో పాటు బాధ్యతలను తెలుసుకోవాలి

- **రెడ్బుక్ రాజ్యాంగంతో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్న కూటమి ప్రభుత్వం**
- **మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు**

విజయవాడ సెంట్రల్ : రాజ్యాంగం కల్పించిన హక్కులతో పాటు ప్రతి ఒక్కరూ తమ బాధ్యతలను కూడా తెలుసుకోవాల్సిన అవసరం ఉందని విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ వైయస్ఆర్సీపీ సమన్వయకర్త మల్లాది విష్ణు అన్నారు. భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా సింగినగర్లోని జనహిత సదనం కార్యాలయంలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆంధ్రప్రదేశ్లో కూటమి ప్రభుత్వం రాజ్యాంగ ఉల్లంఘనలకు పాల్పడుతూ రెడ్బుక్ రాజ్యాంగాన్ని అమలు చేస్తోందని మల్లాది విష్ణు మండిపడ్డారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతిపక్ష నాయకులను అక్రమ అరెస్టులు, హౌస్ అరెస్టులతో అడ్డుకోవడం, నామినేషన్లు వేయకుండా నిరోధించడం, సోషల్ మీడియా కార్యకర్తలపై కేసులు నమోదు చేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని స్పష్టం చేశారు. అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా పాలన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అందించిన భారత రాజ్యాంగం ప్రపంచంలోనే అత్యున్నతమైనదని మల్లాది విష్ణు పేర్కొన్నారు. మంచి పాలకుల చేతిలో రాజ్యాంగం ఉంటే ప్రజలకు మేలు జరుగుతుందని, ప్రస్తుత ప్రభుత్వంలో రాజ్యాంగ ఉల్లంఘనలు జరుగుతున్నాయని అన్నారు. స్థానిక ఎన్నికల్లో అక్రమాలు, పోలీసుల ఏకపక్ష వైఖరి, హౌస్ అరెస్టులు, ఓటు హక్కుకు ఆటంకాలు ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసే చర్యలని మల్లాది విష్ణు పేర్కొన్నారు. వైఎస్ రాజశేఖరరెడ్డి, వైయస్ జగన్మోహన్రెడ్డి అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా రాజ్యాంగబద్ధమైన పాలన అందించి విద్య, వైద్యం, గృహ నిర్మాణం వంటి రంగాల్లో పేదలకు అండగా నిలిచారని గుర్తుచేశారు. రాజ్యాంగ పరిరక్షణ కోసం వైయస్ఆర్సీపీ నాయకులు, కార్యకర్తలు ప్రజలకు అండగా నిలిచి ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వైయస్ఆర్సీపీ ఎస్ఈసీ సభ్యుడు, ఎస్సీ కమిషన్ మాజీ సభ్యుడు కాలే పుల్లారావు, మాజీ డిప్యూటీ మేయర్ అవుతు శ్రీశైలజారెడ్డి, 78వ డివిజన్ కార్పొరేటర్ తోపుల వరలక్ష్మి, మాజీ కార్పొరేటర్ శర్వాణి మూర్తి తదితరులు, వైయస్ఆర్సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

అనంతపురం రూరల్లో దొంగ ఓట్ల కలకలం



- **నకిలీ ఓటరు కార్డులతో ఓట్లు వేస్తున్న టీడీపీ నేతలు.. అడ్డుకున్న వైయస్ఆర్సీపీ నేతలపై పోలీసుల దౌర్జన్యం**

అనంతపురం రూరల్: పంచాయతీలో దొంగ ఓట్ల వ్యవహారం కలకలం రేపింది. నకిలీ ఓటరు కార్డులతో టీడీపీ నేతలు దొంగ ఓట్లు వేస్తున్నారని వైయస్ఆర్సీపీ నేతలు ప్రశ్నించగా, వారిపై పోలీసులు దౌర్జన్యంగా వ్యవహరించారని వైయస్ఆర్సీపీ నేత రమేష్ గౌడ్ ఖండించారు. దొంగ ఓట్లను అడ్డుకోవాల్సిన పోలీసులు.. అక్రమాలను ప్రశ్నించిన వైయస్ఆర్సీపీ నేతలపైనే దౌర్జన్యం చేయడం ఏమిటని రమేష్గౌడ్ ప్రశ్నించారు. నకిలీ ఓటరు కార్డుల వ్యవహారంపై ఎన్నికల అధికారులు, పోలీసులు తక్షణమే స్పందించి నిష్పక్షపాతంగా విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కోరారు.



ఆళ్లగడ్డ ఆసుపత్రిలో గాయపడిన వారికి గంగుల బ్రిజేంద్రారెడ్డి పరామర్శ

నంద్యాల జిల్లా: ఆళ్లగడ్డ నియోజకవర్గం అహోబిలంలో ఎన్నికల నేపథ్యంలో జరిగిన ఘటనల్లో గాయపడిన వారిని మాజీ ఎమ్మెల్యే గంగుల బ్రిజేంద్రారెడ్డి ఆళ్లగడ్డ ప్రభుత్వ ఆసుపత్రిలో పరామర్శించారు. చికిత్స పొందుతున్న బాధితుల వద్దకు వెళ్లి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. గాయపడిన వారికి అందుతున్న వైద్య సేవలపై వైద్యులతో మాట్లాడి వివరాలు సేకరించారు. మెరుగైన వైద్యం కోసం బాధితులను నంద్యాల ఆసుపత్రికి తరలించారు.



కళ్యాణదుర్గంలో మాజీ ఎంపీ తలారి రంగయ్య హౌస్ అరెస్ట్



మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్ను గృహ నిర్బంధం చేసిన పోలీసులు

Social Buzz









రామోజీ అక్రమాలు
ఈ తరం తెలుసుకోవాల్సిన నిజాలు

ఒక రూపాయి అప్పునకు 49 పైసల ఆస్తులు. 2007లో మార్గదర్శి ఫైనాన్షియర్స్ ఖాతాలను పరిశీలించిన ఎన్.రంగాచారి నివేదిక తేల్చిన లెక్క ఇది. రామోజీరావు ఆ లెక్కను తీవ్రంగా వ్యతిరేకించారు. అదే సమయంలో ఈనాడు, ఈటీవీలను నిర్వహించే ఉషోదయ ఎంటర్‌ప్రైజెస్‌లో మార్గదర్శి ఫైనాన్షియర్స్‌కు ఉన్న వాటా 95 శాతం. అందుకే రెండున్నర లక్షల మంది డిపాజిటర్ల సొమ్ము ఎలా వినియోగించారన్న ప్రశ్న నేరుగా రామోజీ మీడియా సంస్థల గుమ్మం దగ్గరకు వచ్చింది. ఆ ప్రశ్నకు ఈనాడు మొదటి పేజీలో రామోజీరావు ఇచ్చిన సమాధానం పత్రికా స్వేచ్ఛపై దాడి జరుగుతోందన్న వాదన. ఈ రెండు వ్యవహారాల మధ్య ఉన్న సంబంధాన్ని 2014లో ది కారవాన్ తన కథనంలో పరిశీలించింది. విచారణ నివేదికలు, కోర్టులో ఇరుపక్షాల వాదనలు, రామోజీతో కలిసి పనిచేసిన సంపాదకులు, ఉద్యోగులు, రాజకీయ నేతల అనుభవాలను ఆ కథనం ఒకచోట చేర్చింది. మార్గదర్శి ఖాతాల నుంచి ఈనాడు వార్తల ఎంపిక దాకా, వ్యాపార ప్రయోజనాలు, సంపాదకీయ నిర్ణయాలు ఎక్కడెక్కడ కలిశాయో తెలిపే పరిణామాలివి.

- రూపాయి అప్పుకు 49 పైసల ఆస్తులే ఉన్నాయన్న రంగాచారి నివేదిక
- ఆ లెక్కను తీవ్రంగా వ్యతిరేకించిన రామోజీరావు
- రూ.100 ముఖవిలువ షేరుకు రూ.5.28 లక్షలు..
- ఉషోదయలోకి వచ్చిన పెట్టుబడులపై ప్రశ్నలు
- ఎన్టీఆర్ ప్రసంగాల రచన నుంచి చంద్రబాబు శిబిరం లెక్కల దాకా..
- 2014లోనే రామోజీ అక్రమాలపై ది కారవాన్ కథనం

ఇన్ సైడ్



రెండున్నర లక్షల మంది సొమ్ము.. విచారణలో బయటపడ్డ లెక్క

హిందూ అవిభాజ్యకుటుంబం (హెచ్‌యూఎఫ్) పరిధిలో నడిచే మార్గదర్శి ఫైనాన్షియర్స్‌కు ప్రజల నుంచి డిపాజిట్లు స్వీకరించే అధికారం లేదన్నది అప్పటి వివాదం. అప్పటికే ఆ సంస్థ 2.50 లక్షల మంది నుంచి కనీసం రూ.2,200 కోట్లు సేకరించింది. 2006 సెప్టెంబరులో ఉండవల్లి అరుణ్‌కుమార్ అప్పటి కేంద్ర ఆర్థిక మంత్రి చిదంబరానికి ఫిర్యాదు చేయడంతో రిజర్వు బ్యాంకు విచారణ చేపట్టింది. కొత్త డిపాజిట్ల సేకరణను నిలిపివేసి, అప్పటికే తీసుకున్న డిపాజిట్లను వాటి గడువు ప్రకారం మూడేళ్లలో తిరిగి చెల్లించాలని ఆదేశించింది. 2007 ఫిబ్రవరిలో వచ్చిన రంగాచారి నివేదిక ప్రకారం మార్గదర్శి ఆస్తులు రూ.1,316 కోట్లు. అప్పులు రూ.2,685 కోట్లు. ఈ రెండింటినీ పోల్చినప్పుడే రూపాయి అప్పుకు 49 పైసల ఆస్తులు ఉన్నాయన్న లెక్క వచ్చింది. డిపాజిటర్లకు చెల్లించే సామర్థ్యంపై నివేదిక లేవనెత్తిన ప్రశ్నను రామోజీరావు తీవ్రంగా ప్రతిఘటించారు.

బాంబే స్టాక్ ఎక్స్ఛేంజీ దాకా మార్గదర్శి డబ్బు

మార్గదర్శి వద్ద సమకూరిన నిధులను ఎక్కడ వినియోగించారన్న ప్రశ్నకు ముంబయికి చెందిన ఓ స్టాక్ బ్రోకర్ మరో కోణాన్ని వివరించారు. ఆయన కథనం ప్రకారం, 1980వ దశకంలో బాంబే స్టాక్ ఎక్స్ఛేంజీలో 'బద్లా ఫైనాన్స్' లావాదేవీలు నిర్వహించిన అతిపెద్ద సంస్థల్లో మార్గదర్శి ఒకటి. తన వద్ద ఉన్న భారీ నిధులను ఈ లావాదేవీల్లో పెట్టి తక్కువ వ్యవధిలో అధిక రాబడి పొందేదని ఆయన చెప్పారు. బద్లా విధానాన్ని భారత స్టాక్ మార్కెట్లో ఆ తర్వాత నిషేధించారు. జీఎంఆర్, జీవీకే వంటి పారిశ్రామికవేత్తలతో రామోజీకి సన్నిహిత సంబంధాలు ఉండేవని, ముంబయి ఆర్థిక వర్గాల్లోనూ ఆయనకు పలుకుబడి ఉండేదని ఆ బ్రోకర్ వివరించారు.

మార్గదర్శికి విచారణ వస్తే.. ఈనాడు మొదటి పేజీలో సంపాదకీయం

డిపాజిటర్ల ప్రయోజనాల పరిరక్షణకు, మార్గదర్శి వ్యవహారాలపై విచారణకు వైయస్ రాజశేఖరరెడ్డి ప్రభుత్వం రెండు జీవోలు జారీ చేసింది. వాటిని సవాల్ చేస్తూ రామోజీరావు హైకోర్టును, ఆ తర్వాత సుప్రీంకోర్టును ఆశ్రయించారు. మార్గదర్శి ఆస్తులను స్తంభింపజేయడానికి సుప్రీంకోర్టు అనుమతించలేదు. సంస్థపై విచారణను ఆపాలన్న అభ్యర్థననూ అంగీకరించలేదు. విచారణ సందర్భంగా ధర్మాసనం రామోజీరావు పోషిస్తున్న రెండు పాత్రలను ప్రస్తావించింది. ముఖ్యమంత్రి తప్పు చేశారని భావించినప్పుడు పత్రికాధిపతిగా మీరు ఎత్తిచూపారు. మీ సంస్థ తప్పు చేసిందని భావించినప్పుడు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంది కదా అన్న భావనతో ధర్మాసనం వ్యాఖ్యానించినట్లు ది కారవాన్ వివరించింది. రామోజీరావు మాత్రం ప్రభుత్వ చర్యలను పత్రికా స్వేచ్ఛపై దాడిగా అభివర్ణిస్తూ ఈనాడు మొదటి పేజీలో సంపాదకీయాలు రాశారు. ఈటీవీలోనూ తన వాదన వినిపించారు. ఎడిటర్స్ గిల్డ్ జోక్యాన్ని కోరారు. మార్గదర్శిపై విచారణ వల్ల ఈనాడు సంపాదకీయ కార్యకలాపాలకు ఎలాంటి ఆటంకం కలిగిందో చూపితేనే జోక్యం చేసుకుంటామని గిల్డ్ స్పష్టం చేసింది.

నష్టాల్లో ఉషోదయ.. ఒక్కో షేరుకు రూ.5,28,630

2007-08 ఆర్థిక సంవత్సరంలో ఉషోదయ ఎంటర్‌ప్రైజెస్ రూ.59 కోట్ల నష్టం చూపించింది. అదే సంస్థలో రూ.100 ముఖవిలువ కలిగిన ఒక్కో షేరును నిమేష్ కంపానీ రూ.5,28,630కు కొనుగోలు చేశారు. ఆ పెట్టుబడి వెనుక డబ్బు ఎక్కడి నుంచి వచ్చిందన్న ప్రశ్నను అప్పట్లో సాక్షి లేవనెత్తింది. 2007 డిసెంబరు నుంచి 2008 జనవరి మధ్య 37 రోజుల్లో ముంబయిలో రిలయన్స్ అధికారిక చిరునామా ఉన్న ప్రాంగణంలో ఆరు షెల్ కంపెనీలు ఏర్పాటయ్యాయని ఆ పత్రిక పేర్కొంది. రిజిస్ట్రార్ ఆఫ్ కంపెనీస్ రికార్డులను ఉటంకిస్తూ, వాటి ద్వారా రిలయన్స్ వాటాదారుల సొమ్ము ఉషోదయకు చేరిందని కథనం ప్రచురించింది. అప్పట్లో ఆ కథనంపై రామోజీరావు, రిలయన్స్ ఇద్దరూ స్పందించలేదని ది కారవాన్ పేర్కొంది. వైయస్ విజయమ్మ దాఖలు చేసిన పిటిషన్‌లో రెండు పెట్టుబడుల లెక్కలు ప్రస్తావనకు వచ్చాయి. ఈక్వేటర్ ట్రేడింగ్ ఎంటర్‌ప్రైజెస్ ద్వారా ఉషోదయలో 22.7 శాతం వాటాకు రూ.1,454 కోట్లు, అను ట్రేడింగ్ ద్వారా ఒక్క శాతం వాటాకు రూ.1,150 కోట్లు పెట్టారని ఆమె పేర్కొన్నారు. ఈ రెండు మార్గాల్లో ఉషోదయలో సుమారు రూ.2,600 కోట్లు పెట్టుబడి పెట్టిన విషయాన్ని రిలయన్స్ కోర్టు ముందు అంగీకరించింది. ఆ పెట్టుబడులకు కేజీ బేసిన్ వ్యవహారంతో సంబంధం ఉందన్న పిటిషనర్ వాదన మాత్రం నిర్ధారణ కాలేదు.

ఇరవై, ముప్పై ఏళ్ల సేవకు చివర్లో కాంట్రాక్టు!

మజిథియా వేజ్‌బోర్డు సిఫార్సులతో పత్రికా ఉద్యోగుల జీతాలు పెంచాల్సిన సమయంలో ఈనాడు ఉద్యోగుల వ్యవహారం కార్మికశాఖకు చేరింది. సుమారు 400 మందితో బలవంతంగా రాజీనామాలు చేయించి, వారిని కాంట్రాక్టు పద్ధతిలోకి మార్చేందుకు యాజమాన్యం ప్రయత్నించిందన్నది ఫిర్యాదు. వారిలో 20 నుంచి 30 ఏళ్లపాటు సంస్థలో పనిచేసినవారూ ఉన్నారు. ఉద్యోగులే స్వచ్ఛంద పదవీ విరమణ తీసుకున్నారన్న యాజమాన్యం వాదనను కార్మికశాఖ కమిషనర్ అంగీకరించలేదు. వేజ్‌బోర్డు సిఫార్సులను అమలు చేయాలని ఆదేశించారు.

ఆ సిఫార్సుల అమలుకు బదులు ఈనాడు 400 మంది ఉద్యోగులను తొలగించిందని ది కారవాన్ పేర్కొంది. కొందరిని దూరప్రాంతాలకు డిప్యుటేషన్‌పై పంపారని, మరికొందరిని తక్కువ జీతాలకు కాంట్రాక్టు పద్ధతిలో నియమించారని వివరించింది. హైదరాబాద్‌లోని ఈనాడు కార్యాలయాన్ని ఫిల్మ్‌సిటీకి తరలించడం వెనుక కూడా వేతన వ్యయానికి సంబంధించిన లెక్క ఉందని పలువురు రచయితకు చెప్పారు. నగరంలో ఉద్యోగులకు చెల్లించాల్సిన 30 శాతం ఇంటి అద్దె భత్యం భారాన్ని తగ్గించుకోవడమే ఉద్దేశమని వారి వాదన.

ఆదివారం అనుబంధం వాహనాల్లో ప్రియా పచ్చళ్లు

ప్రియా పచ్చళ్ల ప్యాకేజింగ్ విభాగంలో పనిచేసిన మాజీ ఉద్యోగి కె.అంజయ్య తన అనుభవాన్ని కథన రచయితకు వివరించారు. గడువు ముగిసిన పది టన్నుల పచ్చళ్లకు కొత్త లేబుళ్లు వేసి మార్కెట్లో విక్రయించారని ఆయన ఆరోపించారు. ఈనాడు ఆదివారం అనుబంధాన్ని తీసుకెళ్లే వాహనాల్లోనే ఆ సరుకును పంపించారని, పత్రిక ఏజెంట్ల ద్వారా అమ్మించారని చెప్పారు.

ఎన్టీఆర్ ప్రసంగం వెనుక ఈనాడు కలం.. ప్రచారానికి రూ.30 లక్షల బిల్లు

1983 ఎన్నికల్లో తెలుగుదేశం కోసం ఈనాడు కార్యాలయాలు ఎలా పనిచేశాయో ది కారవాన్ వివరించింది. క్షేత్రస్థాయిలో విలేకరులు సేకరించిన సమాచారం టీడీపీకి చేరేది. ఈనాడు కార్యాలయాల్లోని టెలిప్రింటర్లు పార్టీ సమాచార వ్యవస్థగా పనిచేశాయి. టీడీపీ మేనిఫెస్టో రూపకల్పనలో రామోజీరావు పాలుపంచుకున్నారు. కిరణ్ యాడ్స్ పార్టీ ప్రచార సామగ్రిని రూపొందించింది. ఎన్టీఆర్ వేదికలపై చదివే ప్రసంగాలు రాయడానికి ఈనాడు జర్నలిస్టుల సేవలు వినియోగించారు. ఆ ఎన్నికల్లో అందించిన సేవలకు ఎన్టీఆర్‌కు రామోజీరావు రూ.30 లక్షల బిల్లు పంపించినట్లు కథనం పేర్కొంది. సారా వ్యతిరేక ఉద్యమానికి ఈనాడు ఇచ్చిన విస్తృత ప్రచారానికి సంబంధించిన వ్యాపార కోణాన్నీ కథనం ప్రస్తావించింది. ప్రత్యర్థి దినపత్రిక ఉదయం యజమాని మాగుంట సుబ్బరామిరెడ్డి మద్యం వ్యాపారం ఆ ఉద్యమంతో తీవ్రంగా దెబ్బతిందని వివరించింది. 1995 మేలో ఉదయం పత్రిక మూతపడింది.

1995లో మారిన శిబిరం.. గంటగంటకూ ఈటీవీ బులెటిన్

1983లో ఎన్టీఆర్ ప్రసంగాల రచనకు ఈనాడు జర్నలిస్టులు పనిచేస్తే, 1995లో అదే ఎన్టీఆర్‌ను అధికారం నుంచి దించే సమయంలో చంద్రబాబు శిబిరానికి ఈనాడు కవరేజీ ఎలా ఉపయోగపడిందో మాజీ ఎమ్మెల్యే బోడ జనార్దన్ వివరించారు. చంద్రబాబు వైపు ఉన్న ఎమ్మెల్యేల సంఖ్యను ఈనాడు రోజురోజుకూ పెంచి ప్రచురించేదని ఆయన చెప్పారు. ఇంకా ఎటూ నిర్ణయించుకోని ఎమ్మెల్యేలు ఆ లెక్కలు చూసి ఒత్తిడికి లోనయ్యారన్నది ఆయన చెప్పిన అనుభవం. అంతకుముందు విశాఖపట్నంలో చంద్రబాబు, రామోజీరావు కలిసి ఎన్టీఆర్‌ను అధికారం నుంచి దించేందుకు వ్యూహరచన చేశారని, దానికి తానే ప్రత్యక్ష సాక్షినని అప్పారావు చెప్పారు. ఆ రాజకీయ పరిణామాల మధ్యనే ఈటీవీ ప్రసారాలు ప్రారంభమయ్యాయి. చంద్రబాబుకు అనుకూలంగా గంటగంటకూ వార్తా బులెటిన్లు వచ్చాయని ది కారవాన్ పేర్కొంది.

ఫిల్మ్‌సిటీకి పెట్టుబడి ఎంత? రామోజీ ఇచ్చిన జవాబు

రామోజీ ఫిల్మ్‌సిటీ నిర్మాణానికి ఎంత ఖర్చు చేశారన్న ప్రశ్నకు 1997లో ఔట్‌లుక్ ఇంటర్వ్యూలో రామోజీరావు స్వయంగా జవాబిచ్చారు. మొత్తం పెట్టుబడి ఎంతో తనకే తెలియదన్నారు. తనకు చెందిన అరడజను అనుబంధ సంస్థల నుంచి నిర్మాణానికి నిధులు అప్పుగా తీసుకున్నట్లు చెప్పారు. తర్వాత ఫిల్మ్‌సిటీలో తలపెట్టిన 'ఓం రిలీజియస్ సిటీ'కి సొంత డబ్బు ఖర్చు చేయకుండా రాష్ట్ర ప్రభుత్వాలతో పెట్టుబడి పెట్టించేందుకు రామోజీ ప్రయత్నించారని ఈనాడు సీనియర్ జర్నలిస్టు ఒకరు ది కారవాన్‌కు తెలిపారు.

విజయవాడలో సొంత బంధువుతోనే భూమి తగాదా

ఈనాడు తొలి మేనేజింగ్ ఎడిటర్ అప్పారావు రామోజీరావుకు బంధువు కూడా. విజయవాడ ఈనాడు యూనిట్ నిర్మించిన భూమి తనదేనని, దాని యాజమాన్య హక్కుల విషయంలో రామోజీరావు తనను కోర్టుకు ఈడ్చారని ఆయన ది కారవాన్‌కు చెప్పారు. తొలుత భూమి లీజుకు తీసుకోవడం, తర్వాత దాన్ని సొంతం చేసుకునేందుకు ప్రయత్నించడం, యజమాని అంగీకరించకపోతే వ్యాజ్యాలతో వేధించడం రామోజీ అనుసరించిన పద్ధతి అని అప్పారావు ఆరోపించారు. ఈనాడు తొలి సంచిక వెలువడిన విశాఖపట్నంలోనూ స్థలం వివాదం కోర్టుకెక్కింది. 1974లో పత్రికను ప్రారంభించిన స్థల యజమాని 2007లో రామోజీరావుపై మోసం, విశ్వాస ఉల్లంఘన ఆరోపణలతో కేసు దాఖలు చేశారు. 2014లో ది కారవాన్ కథనం వెలువడే నాటికి ఆ వ్యవహారంలో హైకోర్టు స్టే అమల్లో ఉంది. రామోజీరావు బెయిల్‌పై ఉన్నారు.

పాతికేళ్ల సంచికలో తొలి సంపాదకుల పేర్లేవి?

ఈనాడు పాతికేళ్ల ప్రస్థానాన్ని గుర్తుచేస్తూ 1999లో ప్రత్యేక సంచిక తీసుకొచ్చింది. సంస్థ వ్యవస్థాపక సంపాదకులు, తొలి మేనేజింగ్ ఎడిటర్ అప్పారావు పేర్లకు అందులో చోటు దక్కలేదని ది కారవాన్ గుర్తుచేసింది. కుటుంబంలో విభేదాలూ పత్రిక పుటలకెక్కాయి. రామోజీరావు రెండో కుమారుడు, ఈటీవీ మాజీ మేనేజింగ్ డైరెక్టర్ సుమన్ తన తండ్రితో విభేదించిన తర్వాత సాక్షికి ఇంటర్వ్యూ ఇచ్చారు. 'రామోజీ రామాయణం' పేరుతో ఆ ఇంటర్వ్యూ పూర్తిపేజీలో ప్రచురితమైంది. డిపాజిటర్ల సొమ్ము గురించి అడిగితే ఈనాడు మొదటి పేజీలో పత్రికా స్వేచ్ఛ వాదన వినిపించింది. అదే సంస్థలో ఇరవై, ముప్పై ఏళ్లు పనిచేసిన ఉద్యోగులు తమ వేతనాల గురించి చెప్పుకోవడానికి కార్మికశాఖ గడప తొక్కాల్సి వచ్చింది. టీడీపీకి అవసరమైనప్పుడు విలేకరుల సమాచారం నుంచి ప్రసంగాల రచన దాకా అందుబాటులోకి వచ్చాయి. ఈనాడు పాతికేళ్ల చరిత్ర రాసినప్పుడు మాత్రం దాని తొలి సంపాదకుల పేర్లే కనుమరుగయ్యాయి. 2014 నాటి ది కారవాన్ కథనం మిగిల్చిన ప్రశ్న ఇదే. అధికారంలో ఉన్నవారిని ప్రశ్నించేందుకు ఈనాడు తన మొదటి పేజీని వాడింది. మరి ఆ పేజీని నడిపించిన యాజమాన్యాన్నే డిపాజిటర్లు, ఉద్యోగులు ప్రశ్నించినప్పుడు వారి మాటకు ఎంత చోటు దక్కింది?